COMMISSIONER OF COLLEGIATE EDUCATION
GOVERNMENT OF ANDHRA PRADESH



GOVERNMENT DEGREE COLLEGE – RAJAMPETA

ANNAMAYYA DT.

# NEWS LETTER

GOVERNMENT DEGREE COLLEGE
RAJAMPETA

2025
March

NEWS LETTER **TELUGU** FOR THE MONTH OF MARCH-2025

"NEWS PAPERS ARE THE WORLD'S MIRRORS"



డా.బి.పురుషోత్తమ్

M.Sc., B.Ed., Ph.D.

**ప్రిన్సిపాల్**




**కళాశాల అధ్యాపక సిబ్బంది**

# విషయ సూచిక

## సంపాదక వర్గం

డా.బి.పురుషోత్తం

ప్రిన్సిపాల్

ప్రధాన సంపాదకులు

శ్రీ యస్.హనుమంతరావు

IQAC కోఆర్డినేటర్, రసాయన శాస్త్ర ఉపన్యాసకులు

శ్రీ చాన్ బాష

ఆంగ్లోపన్యాసకులు

ఆంగ్ల సంచిక సంపాదకులు

శ్రీ బి.నాగరాజ,

అధ్యాపకులు, తెలుగు విభాగం

శ్రీ నరేష్ బెహేరా,

అధ్యాపకులు, కంప్యూటర్ విభాగం

తెలుగు సంచిక సంపాదకులు

కుమారి శిరీష,

1st బి.కామ్.

విద్యార్థి కన్వినర్

| నెల | సంవత్సరం |
|---|---|
| మార్చి | 2025 |


| Contents | Page No: |
|---|---|
| 1.సిబ్బంది విజయాలు (అవార్డులు మరియు విజయాలు) | |
| 2.విద్యార్థుల విజయాలు (అవార్డులు మరియు విజయాలు) | - |
| 3.ప్రజా సంబంధ విశేషాలు (తరగతి యేతర) | |
| 4.విషయ విభాగ వార్తలు | |
| 5.క్రీడలు మరియు NCC సంబంధ కార్యకలాపాలు | |
| 6. పత్రికా ప్రచురణ వార్తలు | |
| 7.సాహిత్య విభాగం | |

## ఫిబ్రవరి నెలలో జరిగే అన్ని ఈవెంట్ల గురించి ప్రిన్సిపాల్ సంక్షిప్త అవలోకనం




డా.బి.పురుషోత్తమ్

M.Sc., B.Ed., Ph.D.

ప్రిన్సిపాల్

**ప్రిన్సిపాల్ డెస్క్ నుండి (అన్ని ఈవెంట్ ల సంక్షిప్త అవలోకనం) :**


మార్చి 2025 నెలలో మా కళాశాల పాఠ్యాంశాలలో ప్రగతిశీలత, పాఠ్యేతర అంశాల పట్ల విస్తృతమైన కృషికి, కళాశాల అభివృద్ధికి నేను మా సిబ్బంది ప్రతినెలా సానుకూలంగా ఆలోచిస్తామని ఆశిస్తున్నాను. సిబ్బంది మరియు విద్యార్థులు సాధించిన విజయాలు ఈ న్యూస్ లెటర్ ఎడిషన్ లో చేర్చబడ్డాయి.

| మార్చి 8 | మార్చి 15 |
|---|---|
|   |  |
| **అంతర్జాతీయ మహిళా దినోత్సవం** | **ప్రపంచ నిద్రా దినోత్సవం** |

# ప్రజా సంబంధ విశేషాలు మరియు తరగతి యేతర విశేషాలు

## 05-03-2025   చాట్ బోట్ వినియోగం పై సిబ్బందికి అవగాహన

చాట్ బోట్ వినియోగం పై సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిబ్బంది తరగతుల అప్ లోడింగ్ మరియు సెలవుల వినియోగం పై  కంప్యూటర్ లెక్చరర్ నరేష్ బెహెర గారు తత్సంబంధిత విషయాలు సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు సిబ్బంది విధిగా తరగతులను అప్ లోడ్ చేయాలని సూచించారు.




## 08-03-2025   అంతర్జాతీయ మహిళా దినోత్సవం




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మహిళా సాధికారతా విభాగం అధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు మహిళా సిబ్బందికి మరియు మహిళా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లో మంచి ప్రగతిని సాధించాలని కాంక్షించారు.

## 31-03-2025 ఉద్యోగ విరమణ కార్యక్రమం







కళాశాల వృక్షశాస్త్ర విభాగానికి చెందిన అధ్యాపకులు డా.ఆదినారాయణ ఈ నెల 30వ తీదీన ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆదినారాయణ గారికి వారి సతీమణిగారికి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది పూలమాలతో దుశ్శాలువాతో సత్కరించారు . ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# 4.విషయ విభాగ వార్తలు

## (విషయ విభాగ కార్యకలాపాలు)

### 07-03-2025 తెలుగు విభాగం విద్యార్థి సదస్సు నిర్వహణ




తెలుగు విభాగం అధ్వర్యంలో విద్యార్థి సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ అంశాలలో పత్రాలు సమర్పించి తదుపతి చదివు వివరించడం జరిగింది . ఈ సదస్సు లో సుమారు ఇరవైనాలుగు మంది విద్యార్థులు పాల్గొన్నారు. దీనివలన విద్యార్థులు సబ్జెక్టుపై అవగాహన పెంచుకున్నారు . ఈ సదస్సును తెలుగు అధ్యాపకులు ఓ.గీత గారు పర్యవేక్షించారు.

### 13-03-2025 రక్త వర్గీకరణపై అవగాహన



రక్త వర్గీకరణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రక్తాన్ని గ్రూపుల వారీగా ఎ విధంగా గుర్తించాలి అన్న విషయాన్ని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జువాలజి సిబ్బంది డా.యన్.చంద్రమోహన్ గారు, బి.సుజాత గారితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## 18-03-2025 టీకాలపై అవగాహన కార్యక్రమం






పిల్లలు వివిధ వయసులలో టీకాలు వేయించుకోవడం వలన కలిగే ప్రయోజనాలను గురించి ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివరించడం జరిగింది. స్థానిక ఉన్నత పాఠశాలలో కళాశాల జువాలజి విభాగం వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు పలు విషయాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జువాలజి సిబ్బంది డా.యన్.చంద్రమోహన్ గారు, బి.సుజాత గారితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలు మరియు యస్.సి.సి., యస్.యస్.యస్. కార్యకలాపాలు

## 19-03-2025 శక్తి యాప్ పై అవగాహన



కళాశాలలో శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం పోలిసు శాఖ అధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా స్థానిక యస్ .ఐ. గారు మహిళలతో పటు పురుషులు కూడా ప్రమాదంలో ఉన్నపుడు శక్తి ఆప్ ద్వారా రక్షణ పొంద్సవచ్చునని తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా .పురుషోత్తమ్ గారు , సిబ్బంది వి.పార్వతి గారు పాల్గొన్నారు.

## 25-03-2025 కళాశాల దినోత్సవానికి డి.యస్.పి. ఆహ్వానం




కళాశాల దోనోత్సవానికి స్థానిక డి.యస్.పి. శ్రీ మనోజ్ రామనాధ్ హెగ్డే ఐ.పి.యస్. గారిని ఆహ్వానించడం జరిగింది. వైస్ ప్రిన్సిపాల్ వెంకట నరసయ్య గారు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మేజర్ విజయ్ భాస్కర్ లు ఆయనను సాదరంగా ఆహ్వానించారు.

# 7.పత్రికా ప్రచురణ వార్తలు

## టీకాలతో రోగ నిరోధక శక్తి పెంపు

**రాజంపేట, న్యూస్‌టుడే:** పుట్టిన బిడ్డ నుంచి వివిధ దశల్లో టీకాలను పిల్లలకు తప్పక వేయించాలని కోరుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జువాలజీ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని సరస్వతీపురం ప్రాంతంలో విద్యార్థినులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు టీకాల వినియోగంపై అవగాహన కల్పించారు. టీకాలు వేయించడం ద్వారా పిల్లలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తద్వార ఆరోగ్య సమస్యలు దరిచేరవన్నారు.

# సాహిత్య విభాగం



## కలమా... ఎక్కడ దాగావు?

**జనవరి 2... చేతివ్రాత దినోత్సవం సందర్భంగా**



**డా.యం.జయచంద్ర బాబు**
అధ్యాపకులు, గణిత విభాగం

నీకో లేఖ వ్రాయాలని
కలం కోసం వెతికాను,
కనిపిస్తేగా అది!
వాడకం తగ్గిందని అలిగి దాక్కుంటే,

బ్రతిమాలి వేళ్ళ మధ్య బంధించా
'మనం' గా ఉన్నప్పుడు లేదు గానీ,
నువ్వు - నేను' అయ్యాక అనిపించింది వ్రాయాలని,
కన్నులలో కలువలను చూశాననో,

నవ్వులలో నవరత్నాలను ఏరాననో,
ఏదో ఒకటి వ్రాతలో చెప్పాలని,
తప్పో, ఒప్పో
కాగితాన్ని నింపాలని,
ఇన్నేళ్ళ తరువాత
ఇదేం వ్రాత పైత్యం అనుకోకు,
చేతి వ్రాత దినోత్సవ వార్తే
దీనికి స్ఫూర్తి అనుకో,

నీకూ నాలాగే అనిపిస్తే,
మనసంతా కాగితం పై ఉంచి
పుస్తకాల పుటల మధ్యలో దాచి ఉంచు,
గాలికి గాలం వేసి,
ఓ రోజు తనతో వచ్చి,
ఆ మాధుర్యాన్ని ఆస్వాదిస్తా......!

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం



వి.పార్వతి
అధ్యాపకులు, హిందీ విభాగం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన జరుపుకుంటారు. ఈ దినోత్సవం వివిధ ప్రాంతాలలో మహిళలకు గౌరవాన్ని, గుర్తింపును ఇస్తోంది. మొదట్లో మహిళా దినోత్సవం వేరు వేరు తేదీలలో నిర్వహించు కోవడం జరిగింది

1913 లో రష్యను మహిళలు వారి మొదటి మహిళా దినోత్సవాన్ని ఫిబ్రవరి చివరి ఆదివారం జరుపుకున్నారు. (అప్పటికి రష్యాలో జూలియన్ కాలెండర్ అమలులో ఉంది.) 1914 వరకు మహిళా సమస్యల గురించి ఎన్నో ఆందోళనలు జరిగినా అవేవీ మార్చి 8న జరగలేదు. అయితే 1914 నుండి ఆ రోజుని మహిళా దినోత్సవంగా ప్రకటించుకున్నారు . ఆ రోజు ఆదివారం కావడం వలన అలా ప్రకటించివుండవచ్చు కానీ , అప్పటినుండే అన్నీ దేశాల్లోనూ మార్చి 8 నే మహిళా దినోత్సవంగా తీర్మానించారు . 1914 లో జర్మనీ జరుపుకున్న మహిళా దినోత్సవాన్ని మహిళా ఓటు హక్కు కోసం అంకితమిచ్చారు . అయితే,1918 గానీ వారికి ఓటు హక్కు రాలేదు.

1917 లో ఫిబ్రవరి విప్లవం ఆ నెల చివరి ఆదివారం , మార్చి 8న సెయింట్ పీటర్స్ బర్గ్లో మహిళా దినోత్సవం జరుపుకోవడంతో మొదలయ్యింది . ఆ రోజు సెయింట్ పీటర్ బర్గ్ మహిళలందరూ మొదటి ప్రపంచ యుద్ధం , రష్యాలోని ఆహార కొరత ముగిసిపోవాలని నినదించారు . దీన్నే 'బ్రెడ్డు, శాంతి' డిమాండుగా వ్యవహరించారు . లియోన్ ట్రోస్కీ ప్రకారం, 'ఆ రోజే ఒక విప్లవానికి పునాదులు పడతాయని ఎవరూ ఊహించలేదు. వస్త్ర పరిశ్రమల్లోని మహిళా శ్రామికులందరూ పై అధికారుల హెచ్చరికల్ని ఖాతరు చేయకుండా విధులు బహిష్కరించి వీధుల్లో పడ్డారు. అవే విప్లవానికి తొలి అడుగులు".

అక్టోబర్ విప్లవం తరువాత సోవియట్ యూనియన్లో ఆ రోజుని అధికారిక సెలవు దినంలా ప్రకటించడానికి బోల్షెవిక్ అలెగ్జాండర్ కొలెన్టైల్ లు, వ్లాదిమిర్ లెనిన్ని ఒప్పించడంలో కృతకృత్యులయ్యారు . కానీ, 1965 వరకూ అది అమల్లోకి రాలేదు . అదే సంవత్సరం సోవియట్ మహిళలు అప్పటి వరకు చూపిన సాధికారత స్మారకార్థం, మార్చి 8న యుయస్సార్ ప్రభుత్వం ఆ దినాన్ని అధికారక సెలవు దినంగా ప్రకటించింది.

1917 సోవియట్ విప్లవం తరువాత రష్యా కూడా దీనిని ప్రకటిచింది. చాలా మటుకు కమ్యూనిస్టు, సోషలిస్టు దేశాల్లో దీన్ని పాటించేవారు . 1922 నుంచి చైనావారు, 1936 నుంచి స్పానిష్ వారు దీనిని అధికారికంగా ప్రకటించుకున్నారు. 1949 అక్టోబర్ 1 లో చైనా పీపుల్స్ రిపబ్లిక్ ఏర్పడినది . వారి రాష్ట్రీయ మండలి డిసెంబరు 23న, మార్చి ఎనిమిదిని అధికారిక దినంగా ఉత్తర్వులిస్తూ , చైనా మహిళలకి ఆ రోజు సగం సెలవు ప్రకటించింది . అప్రాచ్య దేశాల్లో , 1977 తరువాత అంతర్జాతీయ మహిళా దినోత్సవం బహుళ ప్రాముఖ్యత సంతరించుకుంది . అప్పుడు మార్చి 8ని మహిళా హక్కులు, ప్రపంచ శాంతి దినంగా ప్రకటించాలని యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ పిలుపునిచ్చింది. 1980 దశకంలో రినీ కోట్ అనే చరిత్రకారిణి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఆవిర్భావం గురించి పరిశోధించింది.

## భారతదేశంలో మహిళా హక్కుల పోరాటం

భారతదేశంలో తొలిగా అహ్మదాబాద్ లో అనసూయా సారాభాయ్ టెక్స్‌టైల్ లేబర్ అసోసియేషన్ అనే పేరుతో కార్మికసంఘం ప్రారంభించింది . భారత కార్మికోద్యమంలో కార్మిక స్త్రీలను సంఘటితం చేసిన మహిళా నేతలలో సుశీలా గోపాలన్ విమలారణదివే, కెప్టెన్‌లక్ష్మిసెహగల్, అహల్యారంగ్నేకర్, పార్వతీకృష్ణన్ ప్రముఖులు. ఈ పోరాటాల ఫలితంగానే స్వాతంత్ర్యం తరువాత కార్మికుల బ్రతుకులు మెరుగయ్యాయి . కార్మికుల పని పరిస్థితులు , వేతనాలు, మహిళా కార్మికుల గురించి చట్టాలను చేయబడినవి . 1991లో ప్రారంభమైన సరళీకరణ విధానాల ప్రభావంవలన ప్రైవేటు రంగం బలపడడంతో మహిళా కార్మికుల చట్టాల అమలు కుంటుబడుతున్నది . దీనికి వ్యతిరేకంగా పోరాటాలలో మహిళలు పాల్గొనడం, నేతృత్వం వహించడం మెరుగుపడవలసివుంది.[15]

## యు.యెస్.ఏ లో అధికారిక గుర్తింపు

మానవహక్కుల ఉద్యమకారిణి , నటి బేతా పోజ్నియక్ మహిళా దినోత్సవంగా అధికారిక గుర్తింపును , ప్రభుత్వ సెలవుదినాన్ని సాధించేందుకు లాస్ ఏంజిల్స్ నగరానికి మేయరు , కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్ , యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెస్ సభ్యులతో కలిసి కృషిచేశారు . 1994లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా గుర్తించేలా బిల్లును రూపొందించడం ద్వారా సాకారం చేశారు.

## మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు దినం

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 2022 మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగులకు తెలంగాణ సర్కారు , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక సెలవు ప్రకటించింది . కేంద్ర సాంస్కృతిక శాఖ మహిళలకు భారత పురావస్తు విభాగం పరిధిలో ఉండే అన్ని ప్రాచీన కట్టడాలను ఈ రోజున ఉచితంగా సందర్శించే అవకాశాన్ని కల్పిస్తోంది.

వికీపెడియా సౌజన్యంతో.....